# ప్రొ. జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం

## వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్

## రాష్ట్ర రైతాంగానికి వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

తేది 24.10.2018 (బుధవారం ఉదయం) వరకు

బులెటిన్ నెం . XXIX /84/2018 తేది: 19.10.2018

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 29-36 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 14-25 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 32-36 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 18-24 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

వాతావరణాధారమైన వ్యవసాయ సలహాలు

- **నీటిపారుదల క్రింద రబీ వేరుశ, మొక్కజొన్న, ఆముదము పంటలను విత్తుకోవలెను.**
- **నీటి వసతి వున్న రైతులు కంది పంట విత్తుకోవడం పూర్తి చేయాలి.**

**వరి**

- వరిలో కంకి నల్లి ఆశించి మరియు గింజ రంగు మారడం నివారించుటకు, 5 మి.లీ. డైకోఫాల్ + 1 మి.లీ. ప్రోపికొనజోల్ లేదా 1 మి.లీ. స్పైరోమేసిఫిన్ + 1 మి.లీ. ప్రోపికొనజోల్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వరిలో కాండంతొలుచు మరియు ఆకు ముడత పురుగు ఆశించుటకు అనుకూలం. పురుగు మరియు తెగులు గమనించినట్లయితే, నివారణకు

  **కాండంతొలుచు పురుగు**

  – 8 కిలోల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 4G గుళికలను ఎకరా పొలంలో వేసుకోవాలి.

  **ఆకు ముడత**

  – 0.3 మి.లీ. క్లోరాంట్రనిలిప్రోల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- నిజామాబాద్ మరియు మెదక్ జిల్లాలో వరిలో సుడిదోమ గమనించడమైనది. ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో సుడిదోమ ఉధృతి పెరిగే సూచనలున్నాయి. దోమ ఉధృతిని బట్టి ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా బుప్రోఫెజిన్ 1.6 మి.లీ. మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- వరిలో అగ్గి తెగులు గమనించడమైనది. నివారణకు, 0.6 గ్రా ట్రైసైక్లోజోల్ లేదా 1.5 మి.లీ. ఐసోప్రోథయోలేన్ లేదా 2.5 మి.లీ. కాసుగామైసిన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**ప్రత్తి**

- ప్రస్తుతం బెట్ట వాతావరణ పరిస్థితులలో పైరు కాయ ఊరే దశలో ఉన్నందున నీటి వసతి గల రైతులు ఒక తడి నీరు పెట్టాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ప్రత్తిలో తామర పురుగులు మరియు తెల్ల దోమ ఆశించడమైనది. నివారణకు,

  **తామర పురుగులు**

  – 2 మి.లీ. ఫిప్రోనిల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

  **తెల్ల దోమ**

  – 2 మి.లీ. ట్రైజోఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో పచ్చ దోమ ఉధృతి గమనించడమైనది. నివారణకు, 2 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ లేదా 0.3 గ్రా. ఫ్లోనికామిడ్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రాత్రి చలి వాతావరణం వలన బూజు తెగులు ఆశించుటకు అనుకూలం. తెగులు ఆశించడం గమనించినచో నివారణకు 3 గ్రా. నీటిలో కరిగే గంధకం మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో గులాబి రంగు పురుగు గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తు నివారణ చర్యలు చేపట్టాలి
  – పొలంలో ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలు అమర్చి పురుగు ఉనికిని గమనించాలి.
  – పొలంలో ఎకరాకు 10 లింగాకర్షక బుట్టలు అమర్చి తల్లి పురుగులను అరికట్టాలి.
  – లింగాకర్షక బుట్టలలో వరుసగా మూడు రోజులు తల్లి పురుగులను గమనించినచో పురుగు నివారణకు, ప్రోఫినోఫాస్ 2.0 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**కంది**

- ప్రస్తుతం బెట్ట వాతావరణ పరిస్థితులలో పైరు మొగ్గ లేదా పూత దశలో ఉన్నచో నీటి వసతి గల రైతులు ఒక తడి నీరు పెట్టాలి.
- కందిలో మారుక మచ్చల పురుగు మరియు శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,

  **మారుక మచ్చల పురుగు**

  - 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ తో పాటు 1.0 మి.లీ. డైక్లోరోవాస్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

  **శనగపచ్చ పురుగు నివారణకు, ఈ క్రింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.**

  - శనగ పచ్చ పురుగు లార్వాలను తినుటకు అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
  - శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించుటకు ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
  - పురుగు గ్రుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారి చేయాలి.

**ఆముదం**

- ఆముదం పంటపై దాసరి పురుగు ఆశించడం గమనించడమైనది. పురుగు ఉధృతిని గమనిస్తూ సమగ్ర సస్యరక్షణ పద్దతులను పాటించాలి.
  – పొలంలో ఎకరాకు 8-10 పక్షి స్థావరాలను అమర్చాలి.

- దాసరి పురుగు మొదటి దశలో పరాన్న జీవులకు హాని చేయని వేపనూనె 5 మి.లీ. లీటరు నీటిలో కలిపి ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా పిచికారి చేయాలి.
- పొలంలో దాసరి పురుగును ఆశించే మైక్రోప్లైటిస్ పరాన్న జీవి ఉనికిని గమనించాలి. పరాన్న జీవి ఆశించినచో ఏ విధమైన పురుగు మందులు పిచికారి చేయరాదు.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 గ్రా. ఎసిఫేట్ లేదా 1.5 గ్రా, థయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు పొగాకు లద్దె పురుగు ఆశించుటకు అనుకూలం. ఉధృతి గమనించినచో 1 గ్రా. థాయోడికార్బ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ద్రాక్ష**

- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు ద్రాక్షలో పక్షికన్ను తెగులు సోకుటకు అనుకూలము, **తెగులు నివారణకు 3 గ్రా. ప్రోపినెబ్ మందును లీటరు నీటిలో కలిపి కత్తిరింపులు తరువాత 20 రోజులలోపు పిచికారి చేయాలి.**
- ద్రాక్షలో పెంకు పురుగు గమనించడమైనది. నివారణకు 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

**కూరగాయలు**

- ప్రస్తుత పొడి వాతావరణ పరిస్థితులలో రసం పీల్చే పురుగుల ఉధృతి పెరిగే సూచనలున్నాయి. నివారణకు 2మి.లీ. ఫిప్రొనిల్ లేదా 0.3 గ్రా థయోమిథాక్సిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులు టమాటలో ఆకుమాడు తెగులు సోకుటకు అనుకూలము. **తెగులు నివారణకు 2.5 గ్రా. మ్యాంకోజెబ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.**

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి) & అధిపతి

---

ప్రకటన ప్రధాన శాస్త్రవేత్త, వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం వ్యవసాయ పరిశోధనా సంస్థ రాజేంద్రనగర్ ఫోన్. నెం 040-24016901

**PROFESSORJAYASHANKARTELANGANASTATEAGRICULTURALUNIVERSITY**

**Agro Climate Research Centre(ACRC),**

**Agricultural Research Institute, Rajendranagar, Hyderabad-30.**

**WEATHER BASED AGRO ADVISORIES FOR THE PERIOD ENDING 24.10.2018 (Till Wednesday morning)**

**BulletinNo.XXIX/84/2018** **Dt:19.10.2018**

During last three days light to moderate rains occurred at isolated places over different parts of the State. The maximum and minimum temperatures ranged between 29-36$^0$C and 14-25$^0$C respectively. As per the forecast received from Meteorological Centre, Hyderabad, light rains may occur at isolated places over different parts of the State during next five days. The maximum and minimum temperatures are likely to range between 32-36$^0$C and 18-24$^0$C, respectively.

**WEATHER BASED AGRO-ADVISORIES**

- **Take up sowing of Rabi Maize, Groundnut and Castor under irrigated situation.**
- **Farmers are advised to complete the sowing of Rabi Redgram under irrigated situation.**

**Rice**

- Incidence of Panicle Mite and Grain Discoloration are noticed in rice. To control, spray Dicofol @ 5ml + Propiconazole @ 1 ml or Spiromesifen @ 1 ml + Propiconazole @ 1 ml per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Stem borer and Leaf Folder in rice. If incidence is noticed, to control

  **Stem Borer**

  - Apply Cartap Hydrochloride 4g @ 8kg per acre.

  **Leaf Folder**

  - Spray Chlorantriniliprole @ 0.3 ml per liter of water.
- The incidence of BPH is noticed in Nizamabad and Medak districts. Prevailing weather conditions are congenial for the spread of the pest. Monitor the pest, if noticed control it by spraying Acephate @ 1.5 g or Buprofezin @ 1.6 ml per liter of water.
- Incidence of Blast is noticed in rice. To control, spray Tricyclazole @ 0.6 g or Isoprothiolane @ 1.5 ml or Kasugamycin @ 2.5 ml per litre of water.

**Cotton**

- In view of prevailing dry spell, if the crop is at boll development stage, where ever the irrigation facilities available, give one irrigation for better yield.
- Prevailing weather conditions are congenial for the incidence of Thrips and Whitefly in cotton. To control,

  **Thrips**

  - Spray Fipronil @ 2 ml per liter of water.

**Whitefly**

- Spray Triazophos @ 2 ml per liter of water.

- The incidence of Greenleaf Hopper is noticed in Cotton. To control, spray Fipronil @ 2ml or Acetamiprid @ 0.2 g or Flonicamid @ 0.3 g per liter of water.
- Prevailing night temperatures are congenial for the incidence of gray mildew in cotton. Monitor the disease incidence, if noticed control it by spraying Wettable Sulphur @ 3 g per liter of water.
- The incidence of pink boll worm is noticed in cotton. Monitor the pest and control by adopting
  - Arrange pheromone traps @ 4 per acre for monitoring the pest.
  - Arrange Pheromone traps @ 10 per acre for moth trapping.
  - If more than 8 moths are found in trap consecutively for 3 days control it by spraying Profenophos @ 2 ml or Thiodicarb @ 1.5 g per liter of water.

**Redgram**

- In view of prevailing dry spell, if the crop is at bud initiation to flowering stage, where ever the irrigation facilities available, give one irrigation for better yield.
- The incidence of Maruca and Helicoverpa are noticed. To control,

  **Maruca**

  - Spray Chlorpyriphos @ 2.5 ml or Novaluron @ 0.75 ml along with Dichlorvos @ 1.0 ml per litre of water.

  **Helicoverpa is noticed, adopt the following measures**

  - Arrange 10-15 bird perches per acre to facilitate picking up of larvae
  - Arrange 4 pheromone traps per acre to monitor the pest
  - Spray 5 % NSKE to kill the eggs and early instar larvae

**Castor**

- The incidence of Castor Semilooper is noticed. Monitor the spread of the pest and adopt the following IPM measures
  - Arrange bird perches @ 8-10 per acre
  - To control early instar larvae spray Neem oil @ 5 ml or BT @ 1 g per litre of water.
  - Observe for natural Parasitization of *Microplitus* in the field. If noticed, do not spray the chemical
  - Under severe incidence of pests spray Acephate @ 1.5 g or Thiodicarb @ 1.5g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Spodoptera. Monitor the incidence, if noticed control by spraying Thiodicarb @ 1 g per liter of water.

**Grapes**

- Prevailing weather conditions are congenial for the incidence of Anthracnose in grapes, control it by spraying Propieb @ 3 g per liter of water within 20 days after pruning.
- The incidence of Flea Beetle is noticed in grapes, control it by spraying Chlorpyriphos @ 2.5 ml per liter of water.

**Vegetables**

- The prevailing dry weather conditions are congenial for incidence of sucking pests in vegetables. To control, spray Fipronil @ 2ml or Thiomethoxim @ 0.3g per litre of water.
- Prevailing weather conditions are congenial for the incidence of Leaf Blight disease in Tomato. To control, spray Mancozeb @ 2.5 g or Propiconazole @ 1 ml per liter of water twice at 15 days interval.

**Principal Scientist (Agro) & Head**
**Agro Climate Research Centre (ACRC)**
**PJTSAU,Rajendranagar,Hyd-30.**